
## హైకోర్టు తీర్పు కేటీఆర్‌కు చెంపపెట్టులాంటిది - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి బ్యూరో, జనవరి 7(ప్రజాజ్యోతి):** ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో హైకోర్టు తీర్పు కేటీఆర్‌కు చెంపపెట్టులాంటిదని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మంగళవారం కామారెడ్డి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కేటీఆర్ హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని, దీంతో కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరు కావాల్సిందేనన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతిపక్షం - ప్రజలకోసం

నిజామాబాద్, కామారెడ్డి

బుధవారం 8 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :08


## కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు..

# రౌడి పాలన



### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

***ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:*** తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ తన తీరును వెంటనే మార్చుకోవాల్సిన అవసరం ఉందని,ఈ రకమైన హింసతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమ నిరాధారమైన ఆరోపణలకు భౌతిక దాడులను జోడించడం అత్యంత దిగజారిన రాజకీయ పద్ధతి అన్నారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కుట్రపూరిత దాడిని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి గారు భారతీయ జనతా పార్టీకి భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ చెప్పుకునే ఇందిరమ్మ పాలన.. ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు ఇది ప్రజా పాలన కాదు రౌడీల పాలన అని ఘాటుగా స్పందించారు.కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక గంభీర హెచ్చరిక: బీజేపీ కార్యకర్తలు శాంతికి, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నా, మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దని ఇటువంటి చర్యలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాధరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ గతంలోనూ ప్రధానమంత్రి పైన గాంధీ-నెహ్రూ కుటుంబసభ్యులు.. తీవ్ర అసహనంతో.. తక్కువ కులంవాడు, చాయ్ అమ్ముకునే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారు, మౌత్ కా సౌదాగర్, హిట్లర్ వంటి ఎన్నో పదజాల వాడారు..

## రైస్ మిల్లుల యజమానులపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలి..

### - ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



## అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి



# కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు రౌడీల పాలన

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ తన తీరును వెంటనే మార్చుకోవాల్సిన అవసరం ఉందని,ఈ రకమైన హింసతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమ నిరాధారమైన ఆరోపణలకు భౌతిక దాడులను జోడించడం అత్యంత దిగజారిన రాజకీయ పద్ధతి అన్నారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కుట్రపూరిత దాడిని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి గారు భారతీయ జనతా పార్టీకి భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ చెప్పుకునే ఇందిరమ్మ పాలన.. ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు ఇది ప్రజా పాలన కాదు రౌడీల పాలన అని ఘాటుగా స్పందించారు.కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక గంభీర హెచ్చరిక: బీజేపీ కార్యకర్తలు శాంతికి, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నా, మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దని ఇటువంటి చర్యలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాధరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ గతంలోనూ ప్రధానమంత్రి పైన గాంధీ-నెహ్రూ కుటుంబసభ్యులు.. తీవ్ర అసహనంతో.. తక్కువ కులంవాడు, చాయ్ అమ్ముకునే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారు, మౌత్ కా సౌదాగర్, హిట్లర్ వంటి ఎన్నో పదజాల వాడారు.. దీన్ని ఖండిస్తూ బీజేపీ ఎక్కడైనా వారి పార్టీ కార్యాలయాలపైనా లేదా వారి పార్టీ కార్యకర్తలపైనా దాడులు చేసిందా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులూ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలని బీజేపీ కార్యాలయాలపై దాడులు చేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో బీజేపీకి ఉన్న ప్రేమ, ఆదరణ తగ్గదని కాంగ్రెస్ పార్టీ గ్రహించాలన్నారు.ఇలాంటి దాడులకు పాల్పడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, కార్పొరేటర్లు ఎర్రం సుధీర్ గారు ,మాస్టర్ శంకర్ గారు,మాజీ కార్పొరేటర్ మాయావర్ సాయి రామ్ గారు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ




## కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం అన్నారం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, 20 చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి 6చెక్కులు లబ్దిదారుల కు పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సువర్ణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, ఎంపీడీవో తిరుపతి రెడ్డి, అన్నారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాగర్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయిరాం గౌడ్,మండల జనరల్ సెక్రెటరీ రాజశేఖర్, బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపు





గంగారాం, అన్నారం గ్రామ బిజెపి అధ్యక్షులు నరేష్ , మద్దికుంట బిజెపి గ్రామ అధ్యక్షులు ముత్యాల రాజు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ హెల్త్ సెంటర్ లో ఆశా డే



**రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత సిబ్బంది. శారద జెండర్ స్పెషలిస్ట్ రామారెడ్డి పబ్లిక్ హెల్త్ సెంటర్లో ఆశా డే సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆశలకు బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో ఆడపిల్ల చదువు కుటుంబానికి వెలుగు నిస్తుందని, స్త్రీ పురుషుల వివక్షత పైన గృహహింస,పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు, గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, బాల్య వివాహాల నిషేధ చట్టం, స్త్రీలు ఎ హింసకు గురికాకుదని మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, సఖి సేవలు వాడుకో వలని, స్కిల్ డెవ లప్మెంట్ స్కీమ్స్, ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన, సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమ యోజన, అటల్ పెన్షన్ యోజన, పి ఎం ఎం వై, పి ఎం ఈ జి పి, హెల్ప్ లైన్ నెంబర్ 100, 1930,1098,14567 ల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, హెచ్ ఈ ఓ భీమ్, సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశలు గర్భిణీలు పాల్గొనడం జరిగింది.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు






**కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవలలో భాగంగా సోమవారం ఆర్టిఏ ఆఫీస్, నరసన్నపల్లి లో ఉచిత కంటి పరీక్షలు,రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ అవగాహనా కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, ప్రసంగిస్తూ కంటి పరీక్షలు విధిగా చేసుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లు, సాధారణ పౌరులని ఉద్దేశిస్తూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పదుల సంఖ్యలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. రక్త దానం చేసినవారికి ప్రశంస పత్రాలు అందచేశారు.మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి,కార్యక్రమ నిర్వహణకి సహకరించిన వైద్య బృందానికి మరియు రవాణా శాఖ సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారు.

# అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు









**కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి):** కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం బాన్సువాడ మున్సిపల్ ప్రాంతంలో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 50 సంవత్సరాలకు సరిపడే త్రాగునీటి సౌకర్యాల పనులు చేపట్టడం అభినంద నీయమన్నారు. గడచిన 4 ఎండ్లలో ఒక వేయి కోట్ల రూపాయలతో నియోజక వర్గంలో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గంలో 175 కోట్లతో పేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శేట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం వంద శాతం ఇరిగేషన్ ప్రాంతమని అన్నారు. బాన్సువాడ నియోజక వర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడ నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఇళ్ళ, మున్సిపల్ లో 8900 ఇళ్లు ఉన్నాయని ఆయా గృహాలకు సరిపడా త్రాగునీటి సౌకర్యాలకు గత స్కీమ్ ద్వారా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా, అవసరాల దృష్ట్యా అమృత్ 2 పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే తరాల వారికి నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ఉండేందుకు పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకు లకు తోడు మరిన్ని ఎక్కువ సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. కోటగల్లి గుట్టమీద 18 లక్షలు లీటర్ల, ఇతర ప్రాంతాల్లో 8 లక్షలు,6 లక్షల, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల వరకు అవసరమయ్యే నీటి సౌకర్యాలను సమకూరుస్తున్నమని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో సాగు, త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒకవేయి





కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. గరీబోల్లకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో ఆ ప్రక్రియ ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పేదలకు భూములు మంజూరు చేయాలని కోరారు. - అంతకు ముందు 40 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రోహిబిష్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు.- రోడ్డు సేఫ్టీ కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ ను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల యజమానులపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలి..

**- ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి):** 2023-24 సంవత్సరం రబీ కాలానికి సి.ఎం.ఆర్. త్వరగా సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం రబీ కాలానికి సంబంధించిన సి.ఎం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు సరఫరా చేయలేదని, ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆయా రైస్ మిల్లులను తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలని తెలిపారు. సి.ఎం.ఆర్. త్వరితగతిన సరఫరా చేయాలని అన్నారు. గత ఖరీఫ్ లో సి.ఎం.ఆర్. సరఫరాలపై కలెక్టర్ వాకబు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన తేదీ లోగా సి.ఎం.ఆర్. సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జరీచేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు మిల్లర్లు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, మిల్లర్లు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



**కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు చెక్కుల ను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో మొత్తం 140 సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు, 405 కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశామన్నారు.

# కాలభైరవ ఆలయంలో సింధూర పూజలు




**రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఇరు గ్రామాలలో ఈసన్నపల్లి, రామారెడ్డి, లో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా మహా పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి సేవకు పాత్రులు అవడం వలన ఆలయ సిబ్బంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలను జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది. ఆలయ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గంజి సతీష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఇవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోచారం గ్రామంలో నూతన బోరు తవ్వకం.



నాగిరెడ్డిపేట్ ,జనవరి07 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలోని ఎస్సి కాలనీలో తాగునీటి కొరత ఉండడంతో స్థానిక నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వెంటనే నూతన బోరు ఏర్పాటుకు ఆదేశించడం జరిగిందని తద్వారా వెంటనే నూతన బోర్ తవ్వకం చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గ్రామంలో త్రాగు నీరు సమస్య పరిష్కారించేల కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వేముల కిరణ్, కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

## - మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో







**రామారెడ్డి జనవరి 7 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం రోడ్డుపై రాస్తారోకో చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

**బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..!**
రైతు రాజ్యం అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులని నట్టేట ముంచుతూ కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన డిక్లరేషన్ ప్రకారం హామీలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలమైన ఎలాంటి సంక్షేమ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ అందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా పై ఇప్పటివరకు కూడా క్లారిటీ లేదని, కన్నతల్లికే గాజులు కొనివ్వని ప్రభుత్వం పిన్న తల్లికి గాజులు కొనిచ్చిన సామెతగా అసలైన రైతులకే దిక్కులేదు, గొప్పలు చెప్పడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా సమానంగా హక్కుపత్రాలతో పాటు కౌలు రైతులకు కూడా పంట రుణాలను మంజూరు చేసి, కౌలు రైతును ఆదుకుంటామని ప్రగలుపలు పలికి ఆదుకోలేదని కౌలు రైతుని నట్టేటముంచేసిందని, వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వలేదని..? ఏదైతే మేనిఫెస్టోలో రైతు బరోసకు 15వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడు 12000/- ఇస్తాను అనడం సిగ్గుచేటని రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ నాయకులను ప్రజాక్షేత్రముల లో నిలదీస్తామని ఇచ్చిన హామీ మేరకు 15 వేల రూపాయలు ఇవ్వకపోతే అడుగడుగునా అడ్డుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, దండబోయిన సిద్ధ రాములు, మాజీ ఎంపీటీసీ రాజాగౌడ్, బానూరి నర్సారెడ్డి, కట్టకుండా సుధాకర్, కాసర్ల రాజేందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రుద్రబోయిన పెంటయ్య, కడెం శ్రీకాంత్, హనుమాల రాజయ్య, ఆయా గ్రామల అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ సంఘం ఉపవిధులపై శిక్షణ

**నాగిరెడ్డిపేట్,జనవరి07(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల అధ్యక్షులకు ఏపీఎం జగదీష్ కుమార్ మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమాఖ్య ప్రతినిధులకు 1995 మ్యాక్స్ చట్టం ప్రకారం మార్పు చేయబడిన నిబంధనలు,ఉపవిధులపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని 1995 మ్యాక్స్ చట్టంపై మార్పు చేర్పులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత , వివిధ గ్రామాల అధ్యక్షులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 162 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం డీసీఎం సీజ్



**కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ రామచంద్రపురం యూనిట్ అధికారులు, కామారెడ్డి రూరల్ పోలీసులు, కామారెడ్డి సివిల్ సప్లైఅధికారులు సంయుక్తంగా దేవునిపల్లి సాయి శ్రీనివాస్ ట్రేడింగ్ మిల్లులో పిడిఎస్ బియ్యం లోడుతో ఉన్న, డి సిఎంను పక్క సమాచారం మేరకు పట్టుకున్నట్లు దేవునిపల్లి ఎస్ఐ రాజు తెలిపారు. అరవింద, డ్రైవర్ సురేష్, డీసీఎం లో 277 బస్తాల పిడిఎస్ బియ్యం 162 క్వింటాళ్ల దాన్ని అక్రమంగా తీసుకొని వచ్చి అమ్ముతున్నారని, రైడ్ చేసి పట్టుకున్నట్లు. సంబంధిత శాఖకు సమాచారం ఇవ్వగా డిటి సివిల్ సప్లై కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు


## బాయ్స్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో.




**రెంజల్, జనవరి 07(ప్రజాజ్యోతి ):**మంగళవారం రోజున రేంజల్ మండల కేంద్రంలో గల బాయ్స్ హాస్టల్ ను ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి అనంతరం వంటగదిలోని వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని భోజనం విషయంలో మాత్రం తప్పనిసరిగా నాణ్యత పాటించాలని హాస్టల్ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం..

**కామారెడ్డి బ్యూరో, జనవరి 7 (ప్రజాజ్యోతి):**కామారెడ్డి పట్టణం లోని గాంధీ గంజ్ లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నియామకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ,జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ పాల్గొన్నారు.







## ప్రభుత్వ స్కూల్,బస్తీ దవాఖానాలో ఆకస్మిక తనిఖీలు చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి** నిజామాబాద్ నగరంలోని 34వ డివిజన్ మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్ పాఠశాలను, బస్తీ దావఖానను లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు యుపిఎస్ పాఠశాలలో ఆరు మంది ఉపాధ్యాయులు ఉన్న, మౌలిక సౌకర్యాలు అన్ని ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య 40 మాత్రమే ఉందని సరైన విద్య అందించకపోవడమే కారణం అన్నారు,విద్య సంవత్సరం మొదలై ఏడు నెలలు పూర్తి కావొస్తున్న మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్, ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల విద్య ప్రాథమిక దశలోనే ఉందని మండిపడ్డారు.ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గత నాలుగు రోజుల నుండి రావడం లేదని ఆమెకు బదులు వేరే టీచర్ ని పెట్టి నడిపిస్తు పాఠశాలకు రాని విద్యార్థులు వచ్చినట్లు రిజిస్టర్ లో హాజరు వేయడం పై మండిపడ్డారు.జిల్లా విద్యశాఖ అధికారి(%ణజూ%)తో వెంటనే ఎమ్మెల్యే మాట్లాడి ఉర్దూ టీచర్ పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యసంవత్సరానికి మిర్చి కాంపౌండ్ పాఠశాలను మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దేల చర్యలు తీసుకుంటాం అన్నారు, ఉపాధ్యాయులు చిత్త శుద్ధితో విద్యార్థులకు విద్య బుద్దులు సకాలంలో నేర్పించి ఉన్నత విద్యార్థులుగా తీర్చి దిద్దాలని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించే విధంగా తల్లితండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు.బస్తీ దావఖానాలో సకల వసతులు ఉన్నప్పటికీ డాక్టర్ %�$\alpha$% సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బస్తీ ప్రజలకు వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు, రిజిస్టర్ లో మాత్రం రోజు 70 నుండి 80 మంది వస్తున్నట్లు రికార్డు మెయింటైన్ చేస్తున్న అందులో స్వయంగా ఒక ఇద్దరికీ కాల్ చేసి ఎమ్మెల్యే మాట్లాడగా వారు నిజామాబాదు వాసులం కాదు అని జవాబు ఇవ్వడం జరిగిందన్నారు. దావఖానకు వచ్చే రోగులను కనీసం పట్టించుకోకుండా, మందులు ఇవ్వకుండా, ఎటువంటి చెక్ అప్ లు నిర్వహించకుండ తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్న దావఖాన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారి %ణవీడనూ% ని ఆదేశించడం జరిగింది.అనంతరం అంగన్వాడీ సెంటర్ ను సందర్శించడం జరిగింది, అలాగే డివిజన్ లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ కల్పన మల్లేష్ గుప్తా గారు,డివిజన్ బీజేపీ నాయకులు పవన్ ముందడ, (పండు) బంటు ప్రవీణ్ ,తారక్ వేణు,వనిత, సురేష్ గారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి చేయాలి

**. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షి**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూప్ రాజకీయాలను పక్కన పెట్టి ఐక్యంగా స్థానిక సంస్థల్లో కలిసి పని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షి సూచించారు. నిజామాబాద్ పార్లమెంటు కార్యకర్తల సమావేశం మంగళవారం డిచ్ పల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసిసి ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, ప్రోటోకాల్ ఇన్ ఛార్జ్ వేణుగోపాల్, ఇన్ ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు లు పాల్గొన్నారు. సమావేశానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలన్నారు. వేదికమీద ఉన్న, కింద ఉన్న అందరూ ఒకటేనని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లే ప్రధాన శత్రువులన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. పీసీసీ చీఫ్ గా నిజామాబాద్ కు చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను ఎంపిక చేయబడిందని, త్వరలోనే జిల్లాకు మంత్రి పదవిని ఇస్తారని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కంటే పది రెట్ల అభివృద్ధి కాంగ్రెస్ ఏడాదిలో పాలనలో జరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెలవాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులు దక్కుతాయన్నారు. సలహాదారులు షబ్బీర్ ఆలీ, కార్పొరేషన్ల చైర్మన్లు మానాల మోహన్ రెడ్డి, తాహెర్, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ ఇంచార్జిలు వినయ్ రెడ్డి, సునీల్ కుమార్ పాల్గొన్నారు.